

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

07 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### నెమళ్ల అరుపులు,పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు,

# బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా?




**సూర్యాపేట నవభూమి :** కంచె గచ్చిబౌలి భూముల వాస్తవాలను ఏఐకు ముడిపెట్టడం హాస్యాస్పదమని.. నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు, బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూలో ఆయన మాట్లాడినట్లు ప్రకటనలో వచ్చిన విషయాలపై జగదీష్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్ తీరు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా వుందని.. అసలు అది సీఎం స్థాయిలో జరగాల్సిన రివ్యూలా లేదని ఏద్దేవా చేశారు. సీఎం తీరుకు సామాన్య ప్రజలు సైతం నవ్వుకుంటున్నరన్నారు. అధికారులు, అనుచరులు ఇస్తున్న సలహాలపై పునరాలోచన చేసి మాట్లాడితే మంచిదిని హితువు పలికారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించడం రేవంత్ పనిగా పెట్టుకున్నాడని.. ఏఐ యూనివర్సిటీ పెడతానన్న రేవంత్ ఆ విషయంలో ముందుకు సాగుతాడా అని ప్రశ్నించారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కన్నా మీ అనుముల ఇంటెలిజెన్స్‌ను నమ్ముకోవడమే మంచిదని.. వాళ్లిచ్చే బ్రిఫ్‌ను నమ్ముకుని నవ్వులపాలవుతున్నారన్నారు. అసలు %ూ×% కంచె గచ్చిబౌలిలో పుట్టిందా.. అక్కడ ఊర కుక్కలు జింకలను చంపింది %ూ×% సృష్టేనా అని ప్రశ్నించారు. లేనివి సృష్టించడం.. తప్పుడు ప్రచారాలు చేయడం కాంగ్రెస్, రేవంత్ రెడ్డికే అలవాటన్నారు. అసలు కంచె గచ్చిబౌలి విషయంలో రాజకీయాలు మాట్లాడలేదన్నారు. ఒకవైపు రాష్ట్రం నష్టపోతుంది.. జరిగిన అభివృద్ధి అంతా వెనక్కి పోతుందని.. దీనికి తోడు జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందని బాధ తప్ప మరొకటి లేదన్నారు. చైనా, పాకిస్తాన్ యుద్ధాలకు ఇక్కడకి సంబంధం ఏమిటని.. ఆ విషయం గురించి అనేక మంది మాతో చెప్పి నవ్వుకుంటున్నారని ఈ సందర్బంగా అయన గుర్తు చేశారు. ఈ విషయంలో కోర్టుకు పోతమంటే వాళ్లకు చివాట్లు తప్పవన్నారు. జబ్బును గుర్తించకుండా మందులు వాడతామన్న తీరులా రేవంత్ పోకడ ఉందని.. సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే వాళ్ళ ఆలోచన మార్చుకోవాల్సిందన్నారు. యూనివర్సిటీనే మార్చుతామన్నా రేవంత్ లీకులు కూడా అనాలోచితమేనని.. అలాంటప్పుడు అసలు ఆ కొత్తగా యూనివర్సిటీ అనుకుంటున్న దగ్గరే 400 ఎకరాలు కూడా ఇచ్చుకోవచ్చుకదా అన్నారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదని.. రేవంత్ ఇప్పటికైనా తెలివితక్కువ పనులు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సూచించారు.

### పేదలకు మెరుగైన వైద్యం అందించడమే

# అంబేద్కర్‌కు నిజమైన నివాళి





### యాదగిరిగుట్టలో కనువిందుగా

# సీతారాముల కల్యాణం



**యాదగిరిగుట్ట, నవభూమి :** యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ శ్రీపర్వతవర్ధనీ సమేతరామలింగేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామివారి కల్యాణోత్సవం కనువిందుగా సాగింది. ఆదివారం ఉదయం ప్రాతఃకాలం, మధ్యాహ్న పూజల అనంతరం సీతారామచంద్రస్వామివారిని దివ్య మనోహరంగా అలంకరించి శివాలయ తిరువీధుల్లో ఊరేగించారు. అనంతరం కల్యాణ మండపంలో వేంచేపు చేసి కల్యాణ క్రతువును ప్రారంభించారు. మొదటగా విఘ్నేశ్వర సంకల్పం, పూజలు జరిపారు. వేదమంత్ర పూతమైన జలాలతో ఆలయ ప్రాంగణంలో సంప్రోక్షణ గావించారు. స్వామి, అమ్మవార్లకు రక్షాసూత్రధారణ చేసిన శివాలయ ప్రధానార్చకులు వేద ప్రాశస్త్యమైన మంత్రోచ్ఛరణలతో స్వామివారికి యజ్ఞోపవిత్రధారణ తంతు నిర్వహించారు. సీతారామచంద్రుడి పాదప్రక్షాళన చేసిన అనంతరం కన్యాదాన తంతును నిర్వహించారు. వధూవరులు శ్రీరామచంద్రస్వామి, సీతాదేవి అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ఆలంకరించే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరామచంద్రమూర్తి లోక కల్యాణార్థం జనక మహారాజు తనయ సీతాదేవి అమ్మవారి మెడలో మధ్యాహ్నం ఒంటి గంటకు అభిజిత్ లగ్న సుముహూర్త శుభఘడియలలో మాంగళ్యధారణ చేశారు. కల్యాణ దంపతులపై ముత్యాల తలంబ్రాలను పోశారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణవైభవాన్ని ఆలయ ప్రధానార్చకులు నల్లనఘళ్ లక్ష్మీనరసింహచార్యులు భక్తులకు వివరించారు. అనంతరం చతుర్వేద పారాయణం, ఆశీర్వచనం చేసి స్వామివారి నివేదన, తీర్థప్రసాద వితరణ గావించారు. స్వామివారి కల్యాణతంతుకు చూసి భక్తులు ఆనంద పరవశం పొందారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు దంపతులు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బాల భాస్కర్ శర్మ, శివాలయ ప్రధానార్చకులు గౌరీభట్ల నర్సింహ్మరాములు శర్మ, ప్రధాన పురోహితులు గౌరిభట్ల సత్యనారాయణశర్మ, పురోహితులు నాగరాజు శర్మ, శ్రీధర్ శర్మ, శ్రీనివాస శర్మ ఆలయ అర్చకులు, ఏఈవోలు, పర్యవేక్షకులు, అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీరాముడి కళ్యాణం



## నల్గొండ జిల్లాలో మెగా జాబ్ మేళ



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 5:-** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నల్లగొండ పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళ కార్యక్రమంలో వివిధ కంపెనీల ఉద్యోగాలకు ఎంపికైన మిర్యాలగూడ నియోజకవర్గ యువతకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, సిఐలు సోమనర్సయ్య, మోథీరాం, పిఎండి ప్రసాద్, ఎస్ఐలుపాల్గొన్నారు..

## అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 6:-** రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పలు రైస్ మిల్లులను సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఓ రైస్ మిల్లు వద్ద ధాన్యం కొనుగోలుకు నిరాకరించడంతో మిల్లు యజమానితో మాట్లాడి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో ఆయకట్టులో రైతులు అత్యధికంగా సన్న రకం థాన్యాన్ని పండించారని ధాన్యం కొనుగోలు చేయడంలో మిల్లర్లు సాకులు చూపి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. మిల్లులకు వద్దకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించిన మిల్లర్లు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ధాన్యం పచ్చిగా ఉన్న పచ్చ గింజలు ఉన్న, ఎండి ఉన్న కొనుగోలు చేయడం లేదని దీనివల్ల రైతులు మిల్లుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెచ్ఎంటి రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని దీనివల్ల సాగు చేసిన రైతులు దాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అంతేకాకుండా ధాన్యం మద్దతు ధర కు 200 రూపాయలకు తగ్గించి ధర వేస్తున్నారని, కాంటాల వద్ద మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లుల వద్దకు వచ్చిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా నాయకులు పాధూరి గోవర్ధన ఉన్నారు.

## విద్యుతాఘాతానికి గురై రైతు మృతి

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 6:-** మిర్యాలగూడ మండలం దుబ్బతండా గ్రామానికి చెందిన రైతు మాలోతు బద్రు(60) శ్రీనివాసనగర్ గ్రామ శివారులోని మాలోతు బాలు ఆదివారం పొలం వద్దకు పచ్చ గడ్డి కోసెందుకు వెళ్లి పొలంలోని బోరుబావి వద్ద పచ్చగడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు కొడవలి బోరు మోటర్ విద్యుత్ తీగకు తగిలి విద్యుతాఘాతంతో చనిపోగా మృతుని గురించి వెతుకుతున్న



కుటుంబ సభ్యులు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మాలోతు బాలు పొలంలో మృతుని శవాన్ని గుర్తించి మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి శవాన్ని తరలించడం జరిగినదని మృతుని కుమారుడు మాలోతు లచ్చుసాధ్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పేదలకు మెరుగైన వైద్యం అందించడమే

# అంబేద్కర్‌కు నిజమైన నివాళి

- ఉచిత వైద్య శిబిరంలో కెవిపిఎస్ నాయకులు

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 6:-** పేదలకు మెరుగైన వైద్యం అందినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళులని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగు నాగార్జున అన్నారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని వినోబానగర్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆ రాజ్యాంగమే నేడు అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తుందని గుర్తు చేశారు. సమాజంలో పేదలు అనేక రుగ్మతులతో ఇబ్బందులు పడుతున్నారని పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి వారిని ఆదుకోవాలని వైద్యులను సూచించారు. అంబేద్కర్ సూచించిన మార్గాన్ని నేటి యువత ఆచరించాలని కోరారు. సామాజిక సేవ చేయాలని ఆలోచనతో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. శిబిరంలో సుమారు 300 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు.



కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డి.మల్లేష్, సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడాల పరశురాములు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్, జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దైదసత్యం, జై భీమ్ యూత్ అధ్యక్షులు గోలి సందీప్, కోడైరెక్క మట్టయ్య, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మాడుగుల శ్రీనివాస్ డాక్టర్లు ఈసం జానకి రాములు, కోడిరెక్క వసంత, పొలిశెట్టి మమత, బాలాజీ, నాగు, వికాస్ పాల్గొన్నారు

# కన్నుల పండుగగా శ్రీరాముడి కళ్యాణం

- శివ రెడ్డిగూడెం గ్రామంలో శ్రీరామ కళ్యాణంలో పాల్గొన్న భక్తులు
- పెద్దగూడెంలో కళ్యాణ నిర్వహిస్తున్న వేద పండితులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 06** భూదాన్ పోచంపల్లి మండల పట్టణ వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముడి మండల పట్టణ వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారామచంద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దగూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, నీరజ, మాడుగుల వెంకటరెడ్డి శ్రీవాణి దంపతుల తో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ మహానదన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా పెద్దగూడెం గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారి



కల్యాణాన్ని మేకల రామకృష్ణారెడ్డి మంజుల దేవి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ఈ సందర్భంగా ముత్యాల తలంబ్రాలు వేద బ్రాహ్మణ మంత్ర చరణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయం లో స్వామివారి కల్యాణం నిర్వహించగా స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణి ఎంతో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ మన్నే పద్మా రెడ్డి, పీసర్లమంజుల మైపాల్ రెడ్డి ,నాయకులు పకీరు మల్లారెడ్డి ,గట్టు రాంరెడ్డి పకీరు సుధాకర్ రెడ్డి సందడి యది రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి కాసుల బాలరాజ్ కనుమొని దానయ్య ఒంటెద్దు బాలయ్య మన్నె ప్రభాకర్ రెడ్డి, కాగా శివ రెడ్డి గూడెం నాయకులు మేకల దేవేందర్ రెడ్డి, వారాల రామచంద్రారెడ్డి, పిసర్ల రవీందర్ రెడ్డి,చింటూ రెడ్డి, సీతా లక్ష్మణ్, పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన నూతన డిఎస్పి

**పెన్ పహాడ్, ఏప్రిల్ 6 (నవభూమి)** సహజ తనిఖీలో భాగంగా ఆదివారం పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ ను సూర్యాపేట డిఎస్పి కే. శివరాంరెడ్డి తనిఖీ చేశారు. డిఎస్పికి ఎస్సై కస్తాల గోపికృష్ణ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ పి.విష్ణు, ఏఎస్ఐ నరసింహారెడ్డి, సురేష్, రమేష్, బురాన, స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కార్మికుల హక్కుల కోసం పోరాడేది సిఐటియు

## సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్లేశ్



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 6:-** కార్మికుల హక్కుల కోసం సిఐటియు పోరాడుతున్నదని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బిటి రణదేవ్ 35 వర్ధంతి సందర్భంగా సివిల్ సప్లై గోదాం వద్ద ఆదివారం రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకుడుగా, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడిగా బీటీ రణధీవే కార్మికుల కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి సంఘంగా ఏర్పాటు చేసుకొని తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారన్నారు. 8 గంటల పని దినం, శ్రమకు తగ్గ వేతనం, 50 కేజీల బరువు, కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వ%శీ%పై ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. కార్మికుల కోసమే సిఐటియు పనిచేస్తుందని కార్మికులందరూ సిఐటియూకు అండగా నిలవాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. రణదివే ఆశయ సాధన కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్ర, సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి బాణాల అంజన్ రావు బాలయ్య, కోల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, మట్టయ్య, అంజయ్య, రమేష్, సైదులు పాల్గొన్నారు.

# శ్రీరాములవారికి మస్జీద్‌లో ప్రసాదాలు వండి సోదరభావం చాటిన ముస్లింలు

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 6:-** మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో శ్రీ రామనవమి ఉత్సవాలలో స్వామివారికి ఆదివారం ఉట్లపల్లి మస్జీద్ లో ప్రసాదాలు వండిన ముస్లిం సోదరభావం చాటారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ముస్లిం సోదరులతో కలిసి ప్రసాదం తయారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తమ మత ఆచారాలను ఆచరిస్తూ ఇతర మతాలను గౌరవించే గొప్ప సంప్రదాయం మన దేశంలోనే సాధ్యమన్నారు. మతాలకతీతంగా భిన్నత్వంలో ఏకత్వంగా శ్రీ రామనవమికి ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ముస్లింలను అభినందించారు.ఇలాంటి స్నేహపూర్వక సంబంధాలను మనందరం అలవర్చుకొని ప్రతిఒక్కరం అన్నదమ్ముల్లా కలిసి మెలసి ఉండాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## మిర్యాలగూడలో వాడవాడల్లో కన్నుల పండుగగా

# శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు

◆ పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్‌నాయక్





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 6:-** మిర్యాలగూడ పట్టణం, మండలంలో గ్రామ, గ్రామాన, వాడ వాడల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో వివిధ ఆలయాల్లో కల్యాణోత్సవాల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరు బాలు, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, సిద్దునాయక, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. పూజల్లో పాల్గొనీ, పల్లకి సేవలో ఉన్నారు, అన్నదానం చేశారు. రైల్వే కాలనీ శ్రీ సాయిదత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీసీతారాముల విగ్రహాలను ప్రకాష్ నగర్, గణేష్ నగర్ లో భారీగా ఊరేగింపు చేశారు. ఆలయ అర్చకులు అజయ్ త్రిపాఠి, అజయ్ పాటక్ ల ఆధ్వర్యంలో కళ్యాణ ఉత్సవాలు కనుల విందుగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, పురుషోత్తం, ఒంగోలు వెంకటేశ్వర్లు, జానకిరాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, అరుణ, భాగ్యలక్ష్మి, సీత, శ్రీలత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య, రమరమాదేవి పాల్గొన్నారు. పట్టణంలోని మెయిన్ బజార్ లోని రామమందిరం వద్ద వేడుకలు నిర్వహించారు. పది రోజుల పాటు ప్రతి రోజూ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అదేవిధంగా సీతారాంపురం రామమందిరం వద్ద వద్ద జరిగినకల్యానోత్సవంలో భారీగా భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా శాబునగర్, బంగారుగడ్డ, రామచంద్రగూడెం, చైతన్య నగర్, శాంతినగర్, సంతోష్ నగర్, అశోక్ నగర్, రవీంద్రనగర్, వాసవీ కాలనీ, వాసవీనగర్, ఎన్ఎస్పి క్యాంపు, హనుమాన్ పేట, ఈదులగూడ తదితర ప్రాంతాల్లో కళ్యాణోత్సవాలు, అన్నదానాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. గణేష్ మార్కెట్ నేతాజీ కూరగాయల మార్కెట్ వారి ఆధ్వర్యంలో 47వ శ్రీ సీతారామస్వామి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుక నిర్వహించారు.కార్యక్రమంలో నేతాజీ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు ఆహ్మద్ చౌస్, కార్యదర్శి సుంకు శ్రీను, నరేందర్ బాబు, నర్సింగరావు, పందిరి సత్యం, చౌదరి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. కల్లెపల్లిలో జరిగిన కళ్యాణోత్సవంలో ఎమ్మెల్సీ కే.శంకర్ నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు.









# అంబారిపేటలో కన్నుల పండువలా సీతారాముల కల్యాణం

**శాలీగౌరారం నవభూమి :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శాలీగౌరారం మండలంలోని వివిధ గ్రామాల్లోగల ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంబారిపేట గ్రామంలోని ప్రసిద్ధ ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామస్తులు రాములోరి కల్యాణాన్ని కన్నులపండువలా నిర్వహించారు. సీతారాములను పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి కల్యాణం జరిపించారు.వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు, బాజా బజంత్రీలతో సీతమ్మ, రామచంద్రస్వామి వార్ల కల్యాణం జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. రాములోరి కల్యాణాన్ని తిలకించి పులకించారు. కాగా గ్రామస్తులు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చి పూజలు చేశారు. సీతారాములతోపాటు ఆంజనేయస్వామి ఆశీస్సులు తీసుకున్నారు.



## గోల్డ్ మెడల్ పొందిన సంగం కృష్ణకు ఘనసన్మానం

### కృష్ణను సన్మానిస్తున్న మార్కండేయ స్వామి దేవాలయం కమిటీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 06** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం పట్టణ కేంద్రానికి చెందిన సంఘం కృష్ణ ఇటీవల భగవద్గీత శ్లోక పట్టణంలో దుండిగల్లో గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం పొందిన నేపథ్యంలో ఆయనను మార్కండేయ స్వామి దేవాలయం కమిటీ శుక్రవారం ఆలయ ఆవరణలో చైర్మన్ సీతా సత్యనారాయణ ఆయనను శాలువాలు కప్పి మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భగవద్గీత 18 అధ్యాయాలలో 700 శ్లోకాలను ఆవాసన పట్టి కృష్ణ ప్రతిభ ఎంతో గొప్పదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ భగవద్గీత మన హిందూ వాళ్లకు అత్యంత పవిత్రమైన గ్రంథమని ప్రతి ఇంట్లో ఈ పుస్తకం ఉండడం కాక మన ఇంటి పిల్లలతో భగవద్గీత పట్టణం చేయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి అంకం, మాజీ ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, డైరెక్టర్లు పెండం పాండు మెరుగు ఎత్తినందం , నక్క సత్యనారాయణ,ఫోటోగ్రాఫర్ యూనియన్ మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జయపాఠశాలలో ఘనంగా కన్వోకేషన్ వేడుకలు

**కోదాడ ఏప్రిల్ 6(నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని జయ పాఠశాలలో కన్వోకేషన్ వేడుక ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు అన్నిరంగాల్లో రానించాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేల విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. జయ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో ఎంతో గౌరవం తీసుకొస్తున్నారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు ,జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







### సామాజిక న్యాయం సాధనకు ఐక్య పోరాటాలకు

# సిద్ధమవ్వాలి: సీఐటీయూ

**చండూరు, నవభూమి :** సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణధేవే 35వ వర్ధంతిని నల్గొండ జిల్లా చండూరులో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ యార్డులో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా బీటీ రణధేవే చిత్రపటానికి సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ.. సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపు మేరకు అమరవీరుల స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించడం కోసం ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక వర్గాన్ని కులాల పేరుతో, మతాల పేరుతో చీల్చి కార్పోరేట్ శక్తులు తమ దోపిడీ కొనసాగిస్తున్నాయని అన్నారు. మనువాదాన్ని వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు. మహిళల, మైనారిటీల, దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటిస్తూ మనుషులంతా ఒక్కటే అంటూ సామాజిక న్యాయం కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని కోరారు.



ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని సీఐటీయూ పోరాడుతుందని అన్నారు.సామాజిక న్యాయ సాధన క్యాంపెన్‌లో భాగంగా 9వ తేదీ సామాజిక న్యాయ సంఘీభావనిధి వసూలు, 10వ కామ్రేడ్ విమల రణదేవి జయంతి, 11న మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి, 13వ బైక్ ర్యాలీ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వారోత్సవాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, ఎం.వెంకటేశం, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, జిల్లపల్లి సైదులు, కొంక బిక్షం, కొంక రాములు, సాయం సత్యనారి, సాయం శేఖర్, కొరిమి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### రేవంత్ సర్కారులో

# ఏరులై పారుతున్న మద్యం

**యాదగిరిగుట్ట, నవభూమి :** ఉగాది పండుగ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 60 మద్యం దుకాణాలను ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా మద్యాన్ని ఏరులై పారించేందుకు ప్రయత్నాన్ని ముమ్మరం చేశారని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి విమర్శించారు. గ్రామాల్లో బెల్టు షాపులను తెరిచే ఉంటాయని ఎక్సైజ్ శాఖ అధికారులు బాహాటంగానే చెప్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ మండలాధ్యక్షులు, యువజన, విద్యార్థి విభాగాలు, సోషల్ మీడియా ఇన్‌చార్జీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కూక్ దేవస్థానం వరకు తలపెట్టిన పాదయాత్రపై అభిప్రాయాలు సేకరించారు.ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నేడో, రేపో పాదయాత్ర తేదీని ప్రకటిస్తామన్నారు. సుమారు వెయ్యి మందితో పాదయాత్ర ఉంటుందని, ఒక్కో మండలం నుంచి 200 నుంచి 250 మందికి వరకు పాల్గొనాలని కోరారు. లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వైకుంఠ ద్వారం వద్ద ప్రారంభమైన మల్లాపురం మీదుగా తుర్కపల్లి మండల కేంద్రం, వాసాలమర్రి మీదుగా పాదయాత్ర సాగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనే రావాలని జనం కోరుకుంటున్నారని, ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ పాలనే బాగుందని గుర్తుచేస్తున్నారని వివరించారు. ఆదాయం పెంచుకోవాలన్న యావలో రేవంత్ సర్కారు బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లు ఎక్సైజ్ శాఖ నుంచి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుని బార్లు ప్రారంభించేందుకు సిద్ధమైందన్నారు. యువతకు మత్తులో దించి తాగుబోతులను చేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. హామీలు, అభివృద్ధిని పక్కన పెట్టిన ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు.సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, పొలగాని వెంకటేశ్‌గౌడ్, పిన్నపునేని నరేందర్‌రెడ్డి, సట్టు తిరుమల్లేశ్, బొట్ల యాదయ్య, ఎండీ ఖలీల్, బీసు చందర్‌గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ ప్రవీణ్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ర్యాకల రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, వివిధ మండలాల యువజన విభాగం అధ్యక్షులు బీస కృష్ణంరాజు, ఎండీ అజ్జు, సందిళ్ల భాస్కర్‌గౌడ్, పన్నాల నవీన్‌రెడ్డి, ముక్కెర్ల సతీశ్ యాదవ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్ ఒగ్గు మల్లేశ్, మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్యగౌడ్, శారాజీ రాజేశ్‌యాదవ్, బాలరాజు పాల్గొన్నారు.

